

నవభూమి
హైదరాబాద్
01 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:10
www.epaper.navabhoomi.in


# కూకట్‌పల్లిలో బతకమ్మ సంబరాలు షురూ

- రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ వేడుకల కంటే ఒక్కరోజు ముందే మొదలు
- వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు సతీమణి యామినిలు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 30, (నవభూమి ప్రతినిధి)** : తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ వేడుకలు మొదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ వేడుకల కంటే ఒక్క రోజు ముందేగానే కూకట్ పల్లి లో బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. బతుకమ్మ పండుగ అమావాస్య కు ముందు రోజు ఈసారి మంగళవారం రావడంతో గ్రామ ప్రజలు రెండు రోజుల ముందుగానే సోమవారం సంబరాలను ప్రారంభించారు. దీంతో గ్రామం అంతటా సంబర వాతావరణం నెలకొంది. తిరక్క పువ్వులతో బతుకమ్మలు పేర్చి మహిళలందరూ వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ పండుగను ఘనంగా ప్రారంభించారు. బతుకమ్మ పండుగ కూకట్పల్లి గ్రామం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రతి ఇంటి నుండి బతుకమ్మలను తీరక పువ్వుతో పెద్ద ఎత్తున నెలకొల్పి వాహనాల ద్వారా గ్రామంలోని ఒక చౌరస్తా లో చేర్చుతారు. వాటి చుట్టూ ఆడపిల్లలు, మహిళలు నృత్యాలు చేస్తూ కన్నుల పండుగగా బతుకమ్మ పాటలతో అలరిస్తారు. ఈ పండుగకు కొత్త వస్త్రాలతో ఆడపిల్లలు పరికిణి ఓణీలు, మహిళలు పట్టు శారీలతో అందంగా అలంకరించుకొని బతుకమ్మ పండుగలో పాల్గొంటారు. అనంతరం బతుకమ్మలను రంగదాముని చెరువులో నిమజ్జనం చేశారు. కూకట్పల్లి విలేజ్ లో హనుమాన్ ఆలయం వద్ద సోమవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, పల్లి రాజేశ్వరరావు సతీమణి యామినీ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.





# శ్రీ చైతన్య యాజమాన్యానికి సమన్లు

- బాలికల హాస్టల్‌లో మహిళా కమిషన్ తనిఖీలు
- దోమలు, బొద్దింకలు పడిన అన్నం పెడుతున్నారు
- జైలు కంటే అధ్వాన్నంగా బాలికల హాస్టల్ వసతి
- బాత్ రూమ్‌లు కంపు కొడుతున్నాయి
- అమ్మాయిలను గదిలో పెట్టి తాళం వేసి బంధించారు
- ఒక విద్యార్థిని చనిపోతే మేనేజ్ చేసుకున్నారు
- ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఫీజు వసూలు చేస్తున్నారు
- లక్షలో ఒకరికి ర్యాంకు వస్తే భారీ ఎత్తున ప్రచారం
- యాజమాన్యంపై చైర్ పర్సన్ నేరెళ్ల శారద ఆగ్రహం

9





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 30:** శ్రీ చైతన్య కాలేజీని తెలంగాణ మహిళా కమీషన్ సీజ్ చేసింది. చైర్ పర్సన్ నేరెళ్ల శారద అధికార యంత్రాంగంతో కలిసి సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. విషయం తెలుసుకున్న యాజమాన్యం డోర్ లాక్ చేసి పావు గంటసేపు బయటనే నిలబెట్టడం గమనార్హం. మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో గల శ్రీ చైతన్య అక్షర సీఓ బాలికల క్యాంపస్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్, వైరల్ ఫీవర్, వాంతులు, విరేచనాలు, ఒళ్ళు నొప్పులతో వంద మందికి పైగా విద్యార్థినులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన కథనాలు, వందలాది మంది తల్లిదండ్రులు, విద్యార్థుల నుండి ఫిర్యాదులు రావడంతో చైర్ పర్సన్ నేరెళ్ల శారద స్పందించారు. శ్రీ చైతన్య గర్ల్స్ హాస్టల్లో తనిఖీ చేసిన చైర్ పర్సన్ అక్కడ ఉన్న దుస్థితిని చూసి చలించి పోయారు. కనీసం గాలి, వెలుతురు లేని గదులు, కంపు కొడుతున్న బాత్రూంలు, స్టోర్ రూముల కంటే అధ్వాన్నంగా ఉన్న హాస్టల్ గదులను చూసి ఆమె షాక్ అయ్యారు. ఐదు అంతస్తుల్లో ఉన్న హాస్టల్ గదులు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. భోజనం చాలా దారుణంగా ఉందని, చల్లటి అన్నం పెడతారని, వసతులు అస్సలు బాగాలేవని, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ఆరోగ్యం బాగా లేకపోయినా ఇంటికి పంపించరని, తమ తల్లిదండ్రులను తమతో మాట్లాడనివ్వరని, వారిని లోపలికి అనుమతించరని, సమస్యలు ఉన్నాయని చెప్పితే తిడతారని విద్యార్థినులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. బాలికల బాధలు చూసి తీవ్రంగా కలత చెందిన చైర్ పర్సన్ నేరెళ్ల శారద శ్రీ చైతన్య విద్యా సంస్థల డీన్, ప్రిన్సిపాల్, అక్కడి సిబ్బందిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మాయిలను ఎందుకు తిడుతున్నారని అందులో పనిచేస్తున్న మహాలక్ష్మి, శ్రీకన్యలపై సీరియస్ అయ్యారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అమ్మాయిల తల్లిదండ్రులను కూడా ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. అధ్వాన్నమైన తిండి తినలేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, ఒక అమ్మాయి అపెండిసైటిస్ తో బాధపడుతూ 21సార్లు వాంతులు చేసుకున్న విషయం నాకు తెలుసు అంటూ చురకలంటించారు. విద్యార్థినుల గదులకు కనీసం బోల్టు కూడా లేదని, బట్టలు ఎలా మార్చుకుంటారని, ట్రంక్ పెట్టెలు తలుపుకు అడ్డం పెట్టి డ్రెస్ చేంజ్ చేసుకుంటున్నారని తెలిపారు. అమ్మాయిలకు నాప్కిన్ ప్యాడ్స్ ఇవ్వడం లేదని, పీరియడ్స్ సమయంలో వారిని ఒకసారి ఇంటికి పంపించాలనే ఇంగిత జ్ఞానం లేదా అంటూ వారిపై విరుచుకుపడ్డారు. లక్షల మంది విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్నారంటూ మండిపడ్డారు. బాలుర హాస్టళ్లు ఇంతకంటే దారుణంగా ఉన్నాయన్న విషయం తనకు తెలుసునని అన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలకు చెందిన మరో క్యాంపస్లో విద్యార్థుల మానసికస్థితి సరిగ్గా లేక కొట్టుకున్న విషయం



## 1962 అంబులెన్స్ సేవల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, 6 నెలలుగా వేతననాలు అందక పోవడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం



**హైదరాబాద్‌, సెప్టెంబర్ 30, నవభూమి ప్రతినిధి:** మూగజీవాల వద్దకే వైద్య సిబ్బంది వచ్చి తక్షణ చికిత్స అందించేందుకు గాను కెసిఆర్ గారు ప్రారంభించిన 1962 -పశు వైద్య సంచార వాహన సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం శోచనీయం.కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు సైతం పొంది దేశానికే రోల్ మోడల్ గా నిలిచిన గొప్ప కార్యక్రమ నిర్వహణను గాలికి వదిలేసి మూగజీవుల రోదనకు కారణమవుతున్నది.ఒకవైపు వాహనాల్లో మందుల కొరత కారణంగా అత్యవసర పరిస్థితుల్లో మూగజీవుల ప్రాణాలు కాపాడాలనే సదాశయం నీరుగారిపోతుండగా..మరోవైపు వాహన డ్రైవర్, డాక్టర్, ఇతర సిబ్బందికి వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారి ఆవేదన చెందుతున్నరు.ప్రభుత్వం వెంటనే స్పందించి 1962 వాహనాల్లో మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలని, ఉద్యోగ సిబ్బందికి ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

## అమ్మవారి సేవలో పాత్రులమౌవుతాం: ఎంపీ రవిచంద్ర





**హైదరాబాద్‌, సెప్టెంబర్30, నవభూమి ప్రతినిధి:** అక్టోబర్ 3తేదీ నుండి 12వ తేది వరకు జరిగే శ్రీ ఓరుగల్లు భద్రకాళీ మాత శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా వేలాదిమంది భక్తులు వీక్షించే అమ్మవారి హంసవాహన సేవ తెప్పోత్సవ కార్యక్రమ శాశ్వత దాత అయినా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించి అమ్మవారి సేవలో పాల్గొనాలని కోరిన శ్రీ భద్రకాళి దేవస్థానం వేద పండితులు అరవింద్ శర్మ. దత్తు శర్మ.అనంతరం అమ్మవారి వేద ఆశీర్వచనంతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా అమ్మవారి హంస వాహనాన్ని రకరకాల విద్యుత్ కాంతులతో వివిధ రకాల పుష్పములచే సర్వాంగ సుందరంగా అలంకరించి తెప్పోత్సవ సేవా కార్యక్రమంలో మా కుటుంబ సభ్యులమందరం పాల్గొని అమ్మవారి సేవలో పాత్రులమౌవుతామని వేద పండితులకు చెప్పడం జరిగింది.

**శ్రీ శృంగేరి శంకర మఠం వారి ఆహ్వానం**

ఆటోనగర్ రోడ్ శ్రీనివాస కాలనీ, శ్రీ శృంగేరి శంకర మఠం శ్రీ శారద దేవి శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించిన ప్రధానార్చకులు సంగమేశ్వర జోషి, అనంతరం అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు...

## జానపద నృత్యం జానపద గీతాలు పెయింటింగ్ హస్తకళలో స్టోరీ రైటింగ్ స్టోరీ టెల్లింగ్ కవితల పోటీల నిర్వహణ

### ముఖ్య అతిథిగా యూత్ కమిషనర్ వాస వెంకటేశ్వర్లు









**ఖైరతాబాద్‌ ,సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు యువ కళాకారుల ఎంపిక ముఖ్య అతిథిగా యూత్ కమిషనర్ వాస వెంకటేశ్వర్లు సెట్విన్ పిడి వేణుగోపాలరావు తదితర కళాశాలలకు చెందిన న్యాయమూర్తులు జాతీయ యువజన అవార్డులు సుధారాణి పానుగంటి మహేష్ పాల్గొన్నారు హైదరాబాద్ జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు యువ కళాకారుల ఎంపిక . హైదరాబాద్ జిల్లా కలెక్టర్ సహాయంతోయూత్ కమిషనర్,యువజనక్రీడఅది , కారిసుధాకర్ఆధ్వర్యంల ో ప్రారంభమయ్యాయి ఇందులో అన్ని అంశాలలో ప్రథమ ద్వితీయ స్థాయిలో వచ్చిన వారిని జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందని అలాగే రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు జాతీయస్థాయిలో నిర్వహించే యువజన వచ్చే వారిలో పాల్గొనాల్సి ఉంటుందని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన శాఖ కమిషనర్ వాసు వెంకటేశ్వర్ల తెలిపారు మరొక ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో యువతీ యువకుల్లో దాగి ఉన్న కళలను నైపుణ్యాలను వెలుగుతీయడానికిఇలాంటివేదికలుఉపయోగపడతాయని ప్రభుత్వం ఇచ్చిన నియమాల ప్రకారము అందరూ కూడా పోటీలలో పాల్గొని తమ తమ ప్రతిభలని సూపిస్తున్నారు ఇప్పటివరకు జాతీయ స్థాయిలో హైదరాబాద్.గెలుస్తూనే వస్తుందని ఈ సంవత్సరం కూడా హైదరాబాద్ జాతీయస్థాయిలో కూడా నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై 3 నుంచి 7వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్ర స్థాయి పరిశీలన

- రాష్ట్రవ్యాప్తంగా 238 ప్రాంతాల్లో 5 రోజుల పాటు సాగనున్న ప్రక్రియ
- పట్టణ/నగర ప్రాంతాల్లో జనాభా ఆధారంగా ఎక్కువ టీమ్‌లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కుటుంబ ఫొటో దిగడం ఆప్షన్ మాత్రమే...



**హైదరాబాద్‌, సెప్టెంబర్ 30, నవ భూమి ప్రతినిధి:** తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టనున్న పరిశీలన సమర్థంగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రతి నియోజకవర్గం పరిధిలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని, పూర్తిగా పట్టణ/నగర ప్రాంతమైతే రెండు వార్డులు/ డివిజన్లు, పూర్తిగా గ్రామీణ నియోజకవర్గమైతే రెండు గ్రామాల్లో మొత్తంగా 238 ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వార్డులు/ డివిజన్లలో జనాభా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున పరిశీలన బృందాల సంఖ్యను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిట్ కార్డుల పైలెట్ ప్రాజెక్టు, సేకరించే వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్న గ్రామాలు, వార్డులు/ డివిజన్ల ఎంపిక పూర్తయిందని అధికారులు సీఎంకు వివరించారు. పైలెట్ ప్రాజెక్టును ఎన్ని రోజుల పాటు చేపడతారని సీఎం ప్రశ్నించారు. అక్టోబరు మూడో తేదీ నుంచి ఏడో తేదీ వరకు అయిదు రోజుల పాటు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అంతా సమ్మతిస్తే కుటుంబం ఫొటో తీయాలని, అదో అప్షనల్ గా ఉండాలని, కుటుంబం సమ్మతి లేకుంటే ఆ ఫొటో తీసుకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిశీలనకు సంబంధించి ఉమ్మడి జిల్లాలకు ఉన్న నోడల్ అధికారులు కలెక్టర్లకు మార్గనిర్దేశం చేయాలని.. అప్పుడే పకడ్బందీగా కార్యక్రమం కొనసాగుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వద్దనున్న రేషన్ కార్డు, పింఛను-స్వయం సహాయక సంఘాలు, రైతు భరోసా, రుణమాఫీ, బీమా, ఆరోగ్య శ్రీ, కంటి వెలుగు తదితర డేటాల ఆధారంగా ఇప్పటికే కుటుంబాల గుర్తింపునకు సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని, పైలెట్ ప్రాజెక్టులో దానిని నిర్ధారించుకోవడంతో పాటు కొత్త సభ్యులను జత చేయడం, మృతి చెందిన వారిని తొలగించడం చేస్తామని అధికారులు వివరించారు. కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులుచేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వవద్దని హెచ్చరించారు. పైలెట్ ప్రాజెక్టుతో బయటకు వచ్చిన సానుకూలతలు, ఎదురైన ఇబ్బందులతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ నివేదికపై చర్చించి లోపాలను పరిహరించిన అనంతర పూర్తి స్థాయి క్షేత్ర స్థాయి పరిశీలన చేపడదామని ముఖ్యమంత్రి తెలిపారు. సమీక్షలో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోట నీలిమకి నవరాత్రి ఉత్సవాలకు ఈఓ మనోహర్ రెడ్డి మహంకాళి ఆలయ పూజారి ఆహ్వానం



**ఖైరతాబాద్‌సెప్టెంబర్ 30 (నవభూమి ప్రతినిధి):** సనత్ నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ డాక్టర్ కోట నీలిమకి మహంకాళి ఆలయ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనడానికి ఈ ఓ మనోహర్ రెడ్డి మరియు ఆలయ పూజారి గౌరవప్రదమైన ఆహ్వానం అందించారు. హిందూ క్యాలెండర్‌లో ఒక ముఖ్యమైన పండుగ అయిన నవరాత్రి ఉత్సవాలు మహంకాళి ఆలయంలోఅత్యంతభక్తిశ్రద్ధలతోజరుపుకొనబడతాయి.

నవరాత్రి పండుగ తొమ్మిది రాత్రుల పాటు జరుపబడే పండుగ, ఇది దుర్గా దేవి మరియు ఆమె వివిధ రూపాలను ఆరాధించడానికి అంకితం చేయబడింది. ఇది చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుంది మరియు దేశవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటారు. మహంకాళి ఆలయ నవరాత్రి ఉత్సవాలు హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాల నుండి భక్తులను ఆకర్షిస్తాయి.డాక్టర్ కోట నీలిమ ఆహ్వానం పట్ల కృతజ్ఞతను తెలియజేస్తూ, నవరాత్రి పండుగలు కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాకుండా సమాజంలోని అనేక విభాగాలను ఏకతా పథంలో కట్టిపడేసే పండుగ అని పేర్కొన్నారు. "మహంకాళి ఆలయంలో జరుగుతున్న ఈ పవిత్ర వేడుకలలో పాల్గొనడం నాకు గౌరవంగా ఉంది," అని ఆమె తెలిపారు.

## వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వ సలహాదారు బి వెంకటేశ్వర్లు ఛాంబర్ సీటు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం



**హైదరాబాద్‌, సెప్టెంబర్ 30,నవ భూమి ప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వం మూడు మాసాల క్రితం వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వ సలహాదారుగా బి వెంకటేశ్వర్లు నియమించింది సచివాలయంలో ఇప్పటివరకు అతనికి చాంబర్ అంటూ కేటాయించలేదు. సిబ్బంది కలవడానికి వస్తే ఇతర ఫేసుల్లో నిల్చుని దరఖాస్తులు స్వీకరిస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిత్యం వివిధ శాఖలపై పత సాధించడానికి అనేక చర్యలు చేపడుతున్నారు అతని సీటు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో ఎవరికి అర్థం కావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని వైద్య ఆరోగ్య శాఖ సలహాదారు వెంకటేశ్వర్లకు ఒక భవనంలో సీటు కేటాయించాలని కోరారు

# ఘనంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం













బోడుప్పల్ లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, సోమవారం నాడు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. పాఠశాల నుండి నగరపాలక సంస్థ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించగా, ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొన్నారు.మేయర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించి, వారితో కలసి పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణ మీద అవగాహన పెంచడంలో విద్యార్థుల పాత్ర ప్రాముఖ్యతను మన్నించారు. ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగగా, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంలో తెలంగాణ గ్రీన్ అంబాసిడర్, విద్యారత్న మరియు ఎన్విరాంమెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారుడు లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, "పరిసరాల పరిశుభ్రత దేవునితో సమానం. ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తే మన ఇళ్ళు, వీధులు, గ్రామాలు, దేశం పరిశుభ్రంగా మారుతాయి" అని పేర్కొన్నారు. అలాగే, గత 5 ఏళ్లుగా తమ పాఠశాల స్వచ్ భారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గర్వించామన్నారు, మరియు అనేక స్వచ్ఛాభారత్ అవార్డ్స్ అందుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీమతి కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కమిషనర్ జి రామలింగం, సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి మరియు కమలాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా 'క్లీనర్ ఇండియా, గ్రీనర్ ఇండియా, బెట్టర్ ఇండియా' అనే మన schools concept ను విద్యార్థులు మరింతగా ప్రోత్సహించడంతో పాటుగా, భవిష్యత్తులో శుభ్రత పట్ల మరింత చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోమంది పేదలకు నాణ్యమైన వైద్య సేవలు

### టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్



**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**వనస్థలిపురం టీవీ కాలనీకి చెందిన ఎం. శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా వనస్థలిపురం కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహ యాదవ్ సహకారంతో మధు యాష్కి గౌడ్ ని సంప్రదించారు స్పందించిన మధుయాష్కి గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు ద్వారా రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేయించారు ఈ మేరకు శ్రీనివాసులకు సోమవారం సదరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు కిషోర్ గౌడ్, మహిళా నాయకురాలు స్వర్ణ మాధవి ఉన్నారు

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో విలేకరుల సమావేశం





**హైదరాబాద్‌, సెప్టెంబర్ 30, నవ భూమి ప్రతినిధి:**లిరాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జగదీష్ రెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.హైదరాబాద్ తెలంగాణ భవన్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కే.టీ.రామారావు సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.లిఅలాగే,ఈ సమావేశంలో పార్టీ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి,తుల ఉమ,రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.లిఎంపీ వద్దిరాజు అంతకుముందు మాజీ మంత్రి మహమూద్ అలీతో పాటు తెలంగాణ భవన్ గేట్ వద్ద పార్టీ కార్యకర్తలను కలుసుకున్నారులి

# మేడ్చల్ జిల్లా రిటైరైడ్ పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బృంగి గోవర్ధన్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29:( నవభూమి ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉన్నది. కానీ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ లేదు. రాష్ట్ర రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను కొత్తగా ఏర్పాటు చేసుకువడము జరిగింది అన్ని జిల్లాలలో దాని అనుబంధ బ్రాంచులు ఏర్పడినవి .ఈరోజు కుత్నిబుల్లాపూర్ యోజకవర్గం లోని షిర్డీ హిల్స్ కాలనీ యందు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ సమావేశం జరిగింది . కొత్తగా అసోసియేషన్ ను ఎన్నుకోవడం జరిగింది .ఇట్టి అసోసియేషన్ కు అధ్యక్షులుగా బృంగి గోవర్ధన్ , గౌరవ అధ్యక్షులుగా ఏ శ్రీనివాస రావు ,బి వీరన్న, జనరల్ సెక్రటరీ తోట వెంకటేశ్వరా రావు( టి వి రావు ), కోశాధికారి గ పి శివప్రసాద్ , ఉపాధ్యక్షులు యూ.లక్ష్మణ్ , బి. శ్రీధర్ రావు, జాయింట్ సెక్రటరీ పి.సాంబశివ రావు, ఆర్గనైజి%శీ%గ సెక్రటరీ .ఎం రమేష్, కార్యవర్గ సభ్యులు జె. శ్రీనివాస రావు , బి.జయసింహా , మాలకొండయ్య, వాజీద్ అలీ ఖాన్, మరియు గంగ రామ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు.

# మూతపడిన ప్రభుత్వ చేపల మార్కెట్ తిరిగి ప్రారంభం



**ఖైరతాబాద్ా సెప్టెంబర్ 30 (నవభూమి ప్రతినిధి)**మూతపడిన ప్రభుత్వ చేపల మార్కెట్..మూసాపేట్ లో తిరిగి ప్రారంభం చేయాలి అని మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషరీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# అంగేడి పువ్వుల బతుకమ్మ 2024 ఆడియో రిలీజ్





**ఖైరతాబాద్ా సెప్టెంబర్ 30 (నవభూమి ప్రతినిది):**ఎస్ పి నిర్మల సాంస్కృతిక సంగీత సేవా సంస్థఅంగేడి పువ్వుల బతుకమ్మ 2024 ఆడియో రిలీజ్ కార్యక్రమం ఈరోజు శ్రీ కందర్ప కామేశ్వర రావు జనరల్ సెక్రటరీ అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో బతుకమ్మల పండుగ సందర్భంగా పాడిన శ్రీమతి ఎస్పీ నిర్మలాశేఖర్ లిమ్కా బుక్ రికార్డ్ గానకోకిల ఆడియోను ఆవిష్కరించారు. వచ్చే వారంలో చిత్రీకరించబడి సోషల్ మీడియా మరియు యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణకు చెందినఎస్పీనిర్మలబృందంతమగానప్రతిభనుచాటారుహిమాయత్‌నగర్‌లోని అనుబంధ కళాకారుల ఆడిటోరియంలో కార్యక్రమం జరిగింది ఈ ఆడిటోరియంలో ప్రోగ్రామ్స్ నిర్వవించుకోటానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయి అని కందర్ప కామేశ్వర రావు జనరల్ సెక్రటరీ అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియం గురించి తెలియజేసారు 9441220255

## శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మణి ఆనంద్ కుమార్‌కు

# నందమూరి తారక రామారావు జాతీయ ప్రతిభ సేవా రత్న అవార్డు





**ఖైరతాబాద్ సెప్టెంబర్ 30( నవభూమి ప్రతినిధి):** విశాఖపట్టణంలో సింహాచలం అప్పన్న స్వామి వారి ఆశీషులతో తెలంగాణ ఉమ్మడి మహబూబ్ నగర్ జిలా సుభాస్ నగర్ వాసి శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కూమార్ కు మహనీయుడు మహ నటుడు తెలుగు వారి జాతిని కిరితిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన తెలుగు వారు గర్వించదగిన మహనీయుడు మాజి ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు జాతీయ ప్రతిభ సేవా రత్న అవార్డు పురస్కారం మరియు ఘనంగా సన్మానం సత్కారం పోదారు దాసరి కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖ అసోసియేషన్ మరియు ప్రమోటింగ్ సోషల్ కల్చరల్ యాక్టివేషన్ శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ 36 వ వార్షికోత్సవ వేడుకలు మరియు విశాఖ రత్నా కళాపరిషత్ 26వ వార్షికోత్సవ వేడుకల సందర్భముగా విశాఖరత్న అవార్డ్స్ 2024 వేదిక ద్వారకా నగర్ పౌర గ్రంథాలయం ఏసీ ఆడిటోరియం బివీకే కాలేజీ ఎదురుగా విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ మరియు విశాఖ రత్న కళాపరిషత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో చైర్మన్ కళా భూషణ్ డాక్టర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు సినీ దర్శకులు దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ పాండు విశాఖరత్న కళాపరిషత్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత తెలుగు ఆఫ్ రికార్డ్ గ్రహీత మరియు దాసరి నారాయణ రావు అవార్డు గ్రహీత పిఏ భాస్కర రావు కళా రత్న వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక సేవా రంగంలో ని వారికి కవులకు కళాకారులకు టీవీ సినీ నటులకు విశాఖరత్న అవార్డ్స్ 2024 ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి సుభాష్ నగర్ కు చెందిన చిరు వ్యాపారి డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ కి నిస్వార్ధంగా వివిధ సామాజిక సేవా రంగాలలో అన్న దాతగా రక్త దాతగా సామాజిక సేవా కార్యకర్తగా నిరుపేదలకు నిరాశ్రయులకు మానసిక వికలాంగులకు అనాధ శరణాలయం లోని బాల బాలికలకు వృద్ధులకు రోడ్ సైడ్ నిర్భాగ్యులకు నిరాశ్రయులకు ఆకలితో ఉన్నవారికి వారికినిస్వార్ధంగాఈసేవాకార్యక్రమాలనుచేస్తున్నందుకు గాను గుర్తించిన దాసరి కల్చరల్ అకాడమి సంస్థ వారు 36 వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ ని గుర్తించి ఈ అవార్డు ఇచ్చి ఘన సన్మానం సత్కారం చేశారు ఈ సందర్భంగా అవార్డు.గ్రహీత మణి మణి ఆనంద్ కుమార్ మాట్లాడుతు తెలుగువారు గర్వించదగిన మహానటుడు తెలుగు వారి జాతిని కీర్తి నీ ప్రపంచ దేశాల్లో చాటి చెప్పిన తెలుగు మహనీయుడు మహా నటుడు



మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు డాక్టర్ నందమూరి తారక రామారావు జాతీయ ప్రతిభా సేవా రత్న పురస్కారం అవార్డు డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ కి ప్రముఖల చేతుల మీద గా అందుకున్నారు ఈ సమాజంలో నా చుట్టూ ఉండే ఆకలితో ఉన్నవారికి రోడ్ సైడ్ నిర్భాగ్యలకు నిస్వార్ధంగా ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని మీరు ఇచ్చిన ఈ అవార్డు ప్రోత్సాహంతో అభినందనలతో మునుముందు కూడా మరింత రెట్టింపు ఉత్సాహంతో ఈ సేవా కార్యక్రమంలో చేపట్టడానికి ఆ సింహాచలం అప్పన్న స్వామి నాకు మరింత శక్తిని ఇవ్వాలని కోరుకుంటూ నందమూరి తారకరామారావు జాతీయ ప్రతిభ సేవా రత్న పురస్కారం అవార్డు ఘనంగా సన్మానం సత్కారం తీసుకోవడం చాలా సంతోషకరంగా ఉంది ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కళా విభీషణ్ పి ఏ భాస్కర రావు జగదాంబ థియేటర్ అధినేత శ్రీ వేగి జగదీష్ గారు మరియు కుమార్ నాగోల్ చిన్ని దర్శకులు గారికి విశాఖరత్న శ్రీ బొమ్మిడి సత్యనారాయణ గారికి శంకరాభం కల్చర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు మరియు తిలక్ పట్నాయక్ అధ్యక్షులు డాక్టర్ శ్యాం కుమార్ డాక్టర్ కంచకర్ల అచ్యుతా రావు ఉపకార ట్రస్ట్ అధినేత సినీ నిర్మాత మరియు డాక్టర్ దుగ్గు వలస దివాకర్ గారు సినీ దర్శకుడు మరియు ప్రముఖులు సమక్షంలో వారి చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయం ఈ కార్యక్రమాలంలో చిన్నారుల సాంస్కృతిక నాట్య నృత్య కూచిపూడి ప్రదర్శన సబికులను ఎంతగానో అకటుకూనారు అవార్డు గ్రహీతలకు వివిధ రంగాలలో అందిస్తున్నటువంటి కవులకు సిని టివి కళాకారులకు సేవా రంగాల వారికి నృత్య ప్రదర్శన నిర్వహించిన చిన్నారులకు వంద మంది దాకా విశాక రత్న అవార్డు సన్మానం సత్కారం అవార్డులు ఇవ్వడం జరిగింది వారికి కూడా హృదయపూర్వక ధన్యవాదాలు అభినందనలు తెలియజేస్తున్నాను ఈ సందర్భంగా కార్యక్రమాలని నిర్వహించిన ఈ సంస్థ వారికి శ్రీ లక్ష్మీ నారాయణ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మనిమణిఆనంద్ కుమార్సంస్థవారికిహృదయపూర్వక ధన్యవాదములు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మీడియా ప్రతినిధుల కు మిత్రుల కు నా శేయేబిలాషులకు స్వచ్ఛంద సేవాసంస్థ ల వారికి నాకు అన్ని విధాలుగా సహకరిస్తున్న నా కుటుంబ సభ్యుల కు నా.హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియ జేశారు

# భౌరంపేట్ సహకారం సంఘం నికరలాభం రూ. 49.88 లక్షలు

- సింగిల్ విండో చైర్మన్ మిద్దేల బాల్ రెడ్డి
- భౌరంపేట్ ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30:(నవభూమి ప్రతినిధి)**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బౌరంపేట్ యొక్క సర్వ సభ్య సమావేశం బాల్ రెడ్డి అధ్యక్షులు వారి అధ్యక్షతన సమావేశం జరిగింది 2023-2024నంవత్సరంపరిపాలననివేదికను,ఆదాయువ్యయుములు,లాభ నష్టములు,ఆస్తి అప్పులను ఆమోదించనైనది. సంఘం. యొక్క నికరలాభము 49.88లక్షలు ఆర్జించనైనది.సంఘ అధ్యక్షులు మిద్దెల బాల్ రెడ్డి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు,రుణమాఫీ గురించి బ్యాంకువారితో వ్యవసాయ శాఖ అధికారులతో సంప్రదించామన్నారు. . సంఘ కార్యదర్శి





సయ్యద్ అసదుల్ల సంఘ పరిపాలన నివేదికను సంఘ కార్యకలాపముల వివరములను సభ్యులకు చదివి వినిపించారు.సంఘ ఉపాధ్యక్షులు ఎ వెంకటేశ్ సంఘ డైరెక్టర్లు ఎస్ భీంరెడ్డి ,వి డప్పు కిష్టయ్య సి హెచ్ మహిపాల్ రెడ్డి , వి. సత్యనారాయణ రెడ్డి , డి ఇంద్రసేనా రెడ్డి , యాదయ్య, ఆరకలి జీతయ్య కె మోహన్ నాయక్ , శ్రీనివాస్ యాదవ్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

■ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 30:** వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలోని భెల్ ఎంఐజి కాలనీలో గల పలు సమస్యలు, అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ వి.సింధు ఆదర్శ్ రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎంఐజి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. కాలనీలలో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోని త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేయాలని చెప్పారు. పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేశారు. ఈ సమీక్ష సమావేశానికి శేరిలింగంపల్లి సర్కిల్ ఎఎంఓహెచ్ శ్రీకాంత్ రెడ్డి, ఏఈ రషీద్ హాజరయ్యారు. ఇందులో మాజీ కౌన్సిలర్ జి.మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు వి.ఆదర్శ్ రెడ్డి, భాస్కర్, నాగమణి, సొసైటీ ప్రెసిడెంట్ వెంకట్ రావు, వైస్ ప్రెసిడెంట్ నారాయణ గౌడ్, డైరెక్టర్ నీలకంఠం, సీనియర్ సిటిజన్స్ సత్యనారాయణ, బాగర్డే ,భీంరెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

# భావితరాలకు భగవద్గీత దోహదం

## 22 సంవత్సరాల వయస్సులో యువ అవదానిగా ప్రవచనకర్తణగా ఉమామహేశ్వరావు ఎదగడం అభినందనీయం




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30:(నవభూమి** భావి తరాలకు సాహితీ పరిమళాలు అందించే ఉద్దేశంతో పాటు రేపటి భావిభారత పౌరులైన విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత ప్రాముఖ్యత తెలియజేయడం కోసం భగవద్గీత అవధానం ఏర్పాటు చేశామని కార్యక్రమ నిర్వాహకులు నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ పేర్కొన్నారు. నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, సత్ జ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం సహకారంతో సోమవారం కుత్బుల్లాపూర్ లోని సత్ జ్ఞాన్ హై స్కూల్ లో యువావధాని, ప్రవచన కర్త యెర్రంశెట్టి ఉమామహేశ్వరరావు చే భగవద్గీత అవధానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా బాధ్యతలు నిర్వహించిన నిర్వాహకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ భావి తరాలకు సాహిత్యంలోని మాధుర్యం, భగవద్గీత ప్రాముఖ్యత తెలియజేసేందుకు తమ సంస్థ ద్వారా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందులో భాగంగానే భగవద్గీత అవధానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవలం ఇరువై రెండు సంవత్సరాల ప్రాయంలోనే యువ అవధానిగా, ప్రవచనకర్తగా రాణిస్తున్న ఉమామహేశ్వరరావు భవిష్యత్తులో శతావధాని గా ఎదగాలని ఆకాంక్షించారు. సత్ జ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం కార్యక్రమానికి అధ్యక్షత వహించి అవధానిని ఉద్దేశించి ప్రసంగించారు. ఎంత చిన్న వయసులోనే అద్భుత ప్రతిభను కనబరిచిన అవగానే భవిష్యత్తులో అత్యంత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు, విద్యార్థులు అందరూ అవధారణ మార్గదర్శకంగా తీసుకొని ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలి అని కోరారు. పాఠశాల పిల్లలనే పృచ్ఛకులుగా (ప్రశ్నలు అడిగే వారిగా) పెట్టి ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల విద్యార్థులలో భగవద్గీత పట్ల ఎంతగానో ఆసక్తి ఏర్పడిందని స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం అన్నారు. ఇలాంటి చక్కటి కార్యక్రమం ఏర్పాటుకు తమ పాఠశాలను ఎంపిక చేయడం ఆనందకరమైన అంశమని ఆయన అన్నారు. అవధానం లో పాలు పంచుకున్న అవధానికి, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ అవధాని యెర్రంశెట్టి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భగవద్గీతను ప్రతినిత్యం పఠించినట్లైతే తాము చదువుకుంటున్న విద్యలో కూడా మరింత రాణించగలుగుతారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆగండి ఏకాగ్రతతో అత్యంత అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ అవధానం లో సత్ జ్ఞాన్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పృచ్ఛకులుగా పాల్గొన్నారు. శ్లోక దర్శనం - నికిత, భవ్య శ్రీ, సంఖ్యా దర్శనం - లావణ్య, నవచైతన్య, అంత్యాక్షరి - ప్రభాస్, సాయి గీత, అధ్యాయ వివరణ - యశస్విని, జలహాసిని, అఖండ పఠనం - జాహ్నవి, అఖిల, విలోమ పఠనం - శ్రీ గోదా, నందిని దూబే, అక్షర దర్శనం - హాసిని, గీతిక లు పాల్గొని అవధానికి ప్రశ్నలు సంధించారు. కాగా అప్రస్తుత ప్రసంగంలో కవి విట్టుబాబు పాల్గొని ఆవధానిని పలు ఆసక్తికరమైన ప్రశ్నలు వేసి కార్యక్రమాన్ని రంజింపజేశారు. ప్రాశ్నికులు వేసిన ప్రశ్నలకు అవధాని సమయస్ఫూర్తితో భగవద్గీత శ్లోకాలు ఆలపిస్తూ సమాధానాలు ఇచ్చారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు, నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ అవధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు ను, స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం ను అభినందన పత్రాలతో, ప్రాశ్నికులను ప్రశంసా పత్రాలతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు శరత్ ద్యుతి, అమృత, హరిణి, సంజనలు సభా పరిచయం చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# భగత్ సింగ్ కలలుగన్న అసమానతలు లేని సమ సమాజానికై పోరాడుదాం

## డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30:(నవభూమి ప్రతినిధి)** సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు . జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27న పంజాబ్ రాష్ట్రంలో జన్మించడం జరిగిందని 13 ఏళ్ల వయసులోనే సహాయ నిరాకరణోద్యమం భగత్ సింగ్ పై ప్రభావం చూపించి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛని రగిలించి స్వరాజ్య సాధన పోరాటంలో చిరుప్రాయంలోనే ఉరికంబాని సైతం ముద్దాడుతూ ప్రాణాలు వదిలిన ధీరుడని భగత్ సింగ్ ఆశయ సాధన కోసం సమసమాజ స్థాపన కోసం పేద ధనిక భేదం లేని సమాజం కోసం యువతి యువకులు పోరాడాలని విద్య వైద్యం ఉద్యోగ కల్పనలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని దేశంలో సంపదను మొత్తం రాజకీయ నాయకుల ముసుగులో ఉన్న పెద్దపెద్ద కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి దేశ సంపదను లూటీ చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కరుణాకర్ శ్రీనివాస్ వంశీ నగేష్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం రైతు బజార్ తోపుడుబండ్ల వ్యాపారస్తుల జీవనోపాధికి భరోసా

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్



**వనస్థలిపురం-నవభూమి ప్రతినిధి :**వనస్థలిపురం రైతు బజార్ వద్ద తోపుడుబండ్ల వ్యాపారస్తులు సోమవారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని కలిశారు ట్రాఫిక్ ఇబ్బందుల నేపథ్యంలో పోలీసులు , జీహెచ్ఎంసీ అధికారులు కలిసి రైతు బజార్ వద్ద ఇటీవల వారి దుకాణాలను తొలగించిన నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని వారు కోరారు కొన్నేళ్లుగా పండ్లు పూలు విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నామని ఇప్పుడు తమ తోపుడుబండ్లను తొలగించడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు వారి సమస్యపై స్పందించిన మధుయాష్కీ గౌడ్ పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా చూస్తానన్నారు పలు సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ని త్వరలో కలుస్తున్నానని రైతు బజార్ వ్యాపారుల విషయం కూడా ప్రస్తావించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు

# రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయి - శ్రీరాములు అందెల

- బీఆర్ఎస్‌ది అరాచక పాలనైతే కాంగ్రెస్‌ది రాక్షస పాలన - శ్రీరాములు అందెల
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలని వెంటనే అమలు చేయాలి - శ్రీరాములు అందెల






**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు తెలంగాణ భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్ష కార్యక్రమంలో భాగంగా రైతులకు మద్దతు తెలుపుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ నిరసన దీక్షలో పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి రైతన్నలను మోసం చేసిందని అన్నారు ఒకే సంతకంతో 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని నాడు రేవంత్ రెడ్డి వరంగల్ రైతు డిక్లరేషన్ లో హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 22 లక్షల మందికి రుణమాఫీ చేసి రైతాంగాన్ని మోసం చేశారని, రైతుల ఓట్లతో గద్దెనికి వాళ్లనే మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు మరి అదే రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు నా మహేశ్వరం నియోజకవర్గం లో గత ప్రభుత్వం రైతుల దగ్గర నుంచి ఫార్మసిటీ పేరుతో వారి భూములు గుంజుకున్నారని మళ్ళీ ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల దగ్గర నుండి భూములు లాక్కుంటున్నారని అన్నారు రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి, ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిజెపి రైతన్నల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని, ప్రభుత్వం మెడలు వంచి హామీలు నెరవేరేవరకు రైతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు మంద పాండు, కిసాన్ మోర్చా నాయకులు బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# వికలాంగుడికి ఆర్థిక సహాయం




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30(నవభూమి ప్రతినిధి)** ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహృదయా ఫౌండేషన్, యుఎస్ఏ సహకారంతో రాజీవ్ గృహకల్పలో 34వ బ్లాకులో నివాసముండే ఎం.శ్రీకాంత్ అనే వికలాంగునికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండర్ శరత్ సుదర్శి మాట్లాడుతూ ప్రేరణ ఫౌండేషన్ పేద విద్యార్థులు, మహిళలు, వికలాంగులకు చేయూత నిచ్చేందుకు నిత్యం కృషి చేస్తుందని అన్నారు. శ్రీకాంత్ కు ఆర్థిక సహకారం అందించిన సహృదయ ఫౌండేషన్ ఫౌండర్ బిందు తాడివాకా యుఎస్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పసుల అంజయ్య పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: శంభీపూర్ రాజ్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30(నవభూమి ప్రతినిధి):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈరోజు శంభీపూర్కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# జలమండలి ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చర్చ

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్




**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి:** :సోమవారం రోజున తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మధు యాష్కి గౌడ్ విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన సందర్భంగా అధ్యక్షులు సి సతీష్, ప్రధాన కార్యదర్శి టీపి రాఘవేంద్ర రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాజా, వైస్ ప్రెసిడెంట్ బి మహేష్, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది ప్రధానమైన జనరల్ ట్రాన్స్ఫర్ లో ప్రత్యేక చొరవ చూపి సెక్షన్ టూ సెక్షన్ చేయించినందుకు మధు యాష్కి గౌడ్ కి అధ్యక్షులు సతీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉద్యోగుల సమస్యలపై పరిష్కార విధంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం

# ఆకృతికి అప్రోచ్ రోడ్ లేక ప్రభుత్వం భూమి అక్రమణలపై ప్లానింగ్ డైరెక్టర్ ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30: నవభూమి (ప్రతినిధి)** నిజాం పేట్ అకృతి కన్స్ట్రక్షన్ అప్రోచ్ రోడ్ లేక ప్రభుత్వ భూమి ఆక్రమణ 233/13 ప్రభుత్వ భూమి అక్రమ నిర్మాణం , అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్లానింగ్ డైరెక్టర్ ఫిర్యాదు.చేసినట్టు బిజెపి నాయకులు ఆకుల సతీష్ తెలిపారు.








# పేదలకు అన్యాయం చేస్తున్న హైడ్రా

## శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి ,ఎమ్మెల్సీలు ఎల్ .రమణ ,తక్కెళ్ల పల్లి రవీందర్ రావు ,నవీన్ కుమార్ రెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 30, నవ భూమి ప్రతినిధి:** హైదరాబాద్ మహానగరం లో ప్రజలు హాహాకారాలు చేస్తున్నారుహైడ్రా నే దీనికి కారణం

...హైడ్రాకు కర్త కర్మ క్రియ రేవంత్ రెడ్డి

...ప్రజలను విశ్వాసం లోకి తీసుకుని వారి సమ్మతి తోనే ఏదైనా చేయాలి

..పది నెలలుగా రాష్ట్రం లో పాలన పడకేసింది

..గ్యారంటీల పై రైతు రుణ మాఫీ పై ఏమీ చెప్పుకోలేని స్థితి లో ఈ ప్రభుత్వం ఉంది

...పంట కాలం ఐపోతున్నా రైతు బంధు ఊసే లేదు

...ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందులు లేవు

...గురుకులాల్లో మెస్సులు సరిగా లేవు

..మహిళలకి ఉచిత బస్సు తుస్సు మన్నది

..రాష్ట్ర ప్రభుత్వం తన దగ్గర డబ్బులు లేవంటున్నది

..ప్రజలు అనేక్ భాధలు పడుతున్నారు ..హైడ్రా పేరిట మరో భాధ పెడుతున్నారు

...ఉట్టి కి ఎగలేనమ్మా స్వర్గానికి ఎగుతామని అన్నట్టు ఉంది రేవంత్ తీరు

...అందరూ హైడ్రా చర్యలను వ్యతిరేకిస్తున్నారు

..చివరకు హై కోర్టు కూడా హైడ్రా దూకుడును తప్పు పట్టింది

..సిపిఐ నేత కూనంనేని కూడా హైడ్రా కు దారి తెన్నూ ఏమీ లేదన్నారు

...కేసీఆర్ ను తిట్టడం తప్ప రేవంత్ కు చేత కావడం లేదు

..ఇందిరమ్మ పాలన లో 1976 లో ఢిల్లీ లో తుర్క్ మన్ గేటు లో పేదల ఇళ్ల పై బుల్డోజర్లు ఎక్కించారు

..అడ్డు వచ్చిన పది మంది పేదల ప్రాణాలు తీశారు

..మళ్ళీ ఆ ఇందిరమ్మ పాలనను అమలు చేస్తున్నారా ?

..2008 లో పేదల బస్తీ భీం రావ్ వాడ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే రీతిలో దౌర్జన్యం చేసింది

...కాంగ్రెస్ ఎపుడూ వచ్చినా పేదల పై ప్రతాపం చూపిస్తున్నారు

...రేవంత్ రెడ్డి కబడ్దార్ ..పేదల పై ప్రతాపాన్ని బీ ఆర్ ఎస్ చూస్తూ ఊరుకోదు

...నిన్న మా పర్యటన లో బాధితులు తమ గోడు చెప్పుకున్నారు ..వారికి అండగా ఉంటాం

...రేవంత్ రెడ్డి తన పాలనా వైఫల్యం కప్పి పుచ్చుకునేందుకు డైవర్షన్ చర్యలు మొదలు పెట్టారు

...ఫోర్త్ సిటీ పేరు తో మరో రాజకేయం మొదలు పెడుతున్నారు

..కేసీఆర్ పాలనను ప్రజలు మరోమారు గుర్తు తెచ్చుకుంటున్నారు

..రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కూల్చివేతలు బంద్ చేసి ప్రజలకిచ్చిన హామీల పై ద్రుష్టి పెట్టాలి

...ప్రభుత్వమే ప్రజలకు సమస్య కాకూడదు

...పర్మిషన్లు ప్రభుత్వమే ఇచ్చి ఇళ్లను కూలిస్తే ఎలా ?

..,...ఎమ్మెల్సీ తక్కెళ్ల పల్లి రవీందర్ రావు ....

...డబ్బులిచ్చి సోషల్ మీడియా లో ప్రభుత్వాన్ని తిట్టిస్తున్నామని బీ ఆర్ ఎస్ పై మంత్రి శ్రీదర్ బాబు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాం

...మంత్రి శ్రీదర్ బాబు అసలు చదువుకున్నారా

...ప్రజల ఆవేశాన్ని డబ్బులతో ముడిపెడతారా ?




..ప్రజల ఆవేశం ఎలా ఉందో ఇంటిలెజెన్స్ ను పంపి తెలుసుకోండి

..పిచ్చి పిచ్చి విమర్శలు మానండి

..ఆరంభం లో ప్రభుత్వం శుభ కార్యాలు చేయాలి కానీ కూల్చి వేతలు చేస్తుందా ?

..మేధావులు కూడా ప్రభుత్వ చర్యలను ఖండిస్తున్నారు

..కూల్చివేతలు తక్షణమే ఆపాలి

...బీ ఆర్ ఎస్ పేదల పక్షాన ఉంటుంది

......ఎమ్మెల్సీ ఎల్ .రమణ ...

...రేవంత్ రెడ్డి హైడ్రా పేరిట పేదల గుండెల్లో గునపాలు గుచ్చుతోంది

..రాజ్యాంగ సూత్రాలను రేవంత్ ప్రభుత్వం మంట గలుపుతోంది

..తెలంగాణ భవన్ కు వందలాది మంది బాధితులు వచ్చి తమ గోడు చెప్పుకుంటున్నారు

...దీన్ని బట్టే ప్రభుత్వం మీద ప్రజల్లో ఎంత ఆగ్రహం ఉందో తెలుసుకోవచ్చు

..ఇందిరమ్మ పాలనలో ఇండ్లు కడతారు అనుకుంటే కూలుస్తున్నారు

...బీ ఆర్ ఎస్ రేవంత్ తీరును ఎండగడుతూనే ఉంటుంది

..శాసన మండలిలో ఈ కూల్చివేతలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

# శ్రీ చైతన్య కాలేజీ సీజ్

- బాలికల హాస్టల్‌లో మహిళా కమీషన్ తనిఖీలు
- చైర్ పర్సన్ కారును చూసి డోర్ లాక్ చేశారు
- దోమలు, బొద్దింకలు పడిన అన్నం పెడుతున్నారు
- జైలు కంటే అధ్వాన్నంగా బాలికల హాస్టల్ వసతి
- బాత్ రూమ్‌లు కంపు కొడుతున్నాయి
- అమ్మాయిలను గదిలో పెట్టి తాళం వేసి బంధించారు
- ఒక విద్యార్థిని చనిపోతే మేనేజ్ చేసుకున్నారు
- ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఫీజు వసూలు చేస్తున్నారు
- లక్షలో ఒకరికి ర్యాంకు వస్తే భారీ ఎత్తున ప్రచారం



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 30:** శ్రీ చైతన్య కాలేజీని తెలంగాణ మహిళా కమీషన్ సీజ్ చేసింది. చైర్ పర్సన్ నేరెళ్ల శారద అధికార యంత్రాంగంతో కలిసి సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. విషయం తెలుసుకున్న యాజమాన్యం డోర్ లాక్ చేసి పావు గంటసేపు బయటనే నిలబెట్టడం గమనార్హం. మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో గల శ్రీ చైతన్య అక్షర సీఓ బాలికల క్యాంపస్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్, వైరల్ ఫీవర్, వాంతులు, విరేచనాలు, ఒళ్ళు నొప్పులతో వంద మందికి పైగా విద్యార్థినులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన కథనాలు, వందలాది మంది తల్లిదండ్రులు, విద్యార్థుల నుండి ఫిర్యాదులు రావడంతో చైర్ పర్సన్ నేరెళ్ల శారద స్పందించారు. శ్రీ చైతన్య గర్ల్స్ హాస్టల్లో తనిఖీ చేసిన చైర్ పర్సన్ అక్కడ ఉన్న దుస్థితిని చూసి చలించి పోయారు. కనీసం గాలి, వెలుతురు లేని గదులు, కంపు కొడుతున్న బాత్రూంలు, స్టోర్ రూముల కంటే అధ్వాన్నంగా ఉన్న హాస్టల్ గదులను చూసి ఆమె షాక్ అయ్యారు. ఐదు అంతస్తుల్లో ఉన్న హాస్టల్ గదులు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. భోజనం చాలా దారుణంగా ఉందని, చల్లటి అన్నం పెడతారని, వసతులు అస్సలు బాగాలేవని, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ఆరోగ్యం బాగా లేకపోయినా ఇంటికి పంపించరని, తమ తల్లిదండ్రులను తమతో మాట్లాడనివ్వరని, వారిని లోపలికి అనుమతించరని, సమస్యలు ఉన్నాయని చెప్పితే తిడతారని విద్యార్థినులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. బాలికల బాధలు చూసి తీవ్రంగా కలత చెందిన చైర్ పర్సన్ నేరెళ్ల శారద శ్రీ చైతన్య విద్యా సంస్థల డీన్, ప్రిన్సిపాల్, అక్కడి సిబ్బందిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మాయిలను ఎందుకు తిడుతున్నారని అందులో పనిచేస్తున్న మహాలక్ష్మి, శ్రీకన్యలపై సీరియస్ అయ్యారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అమ్మాయిల తల్లిదండ్రులను కూడా ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. అధ్వాన్నమైన తిండి తినలేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, ఒక అమ్మాయి అపెండిసైటిస్ తో బాధపడుతూ 21సార్లు వాంతులు చేసుకున్న విషయం నాకు తెలుసు అంటూ చురకలంటించారు. విద్యార్థినుల గదులకు కనీసం బోల్టు కూడా లేదని, బట్టలు ఎలా మార్చుకుంటారని, ట్రంక్ పెట్టెలు తలుపుకు అడ్డం పెట్టి డ్రెస్ చేంజ్ చేసుకుంటున్నారని తెలిపారు. అమ్మాయిలకు నాప్కిన్ ప్యాడ్స్ ఇవ్వడం లేదని, పీరియడ్స్ సమయంలో వారిని ఒకసారి ఇంటికి పంపించాలనే ఇంగిత జ్ఞానం లేదా అంటూ వారిపై విరుచుకుపడ్డారు. లక్షల మంది విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్నారంటూ మండిపడ్డారు. బాలుర హాస్టళ్లు ఇంతకంటే దారుణంగా ఉన్నాయన్న విషయం తనకు తెలుసునని అన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలకు చెందిన మరో క్యాంపస్లో విద్యార్థుల మానసికస్థితి సరిగ్గా లేక కొట్టుకున్న విషయం నాకు తెలుసు అని చెప్పారు.

**లక్షలో ఒకరికి మాత్రమే ర్యాంకు:**
**- మూడు లక్షలు ఫీజు వసూలు చేస్తున్నారు**

శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో లక్షలో ఒకరికి ర్యాంకు వస్తే దాన్ని అడ్డం పెట్టుకొని భారీ ఎత్తున ప్రచారం చేసుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద నిలదీశారు. ఒక్కొక్కరికి మూడు లక్షలు వసూలు చేస్తున్నారని, మీకు ఫీజులు కట్టడానికి వాళ్ళు ఆస్తులు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల దగ్గర లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదించుకుని ఏమి చేసుకుంటారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలకు చెందిన అన్ని హాస్టళ్ళు ఇంతకంటే దారుణంగా ఉన్నాయని, మెయింటెనెన్స్ చాలా అధ్వాన్నంగా ఉందని మండిపడ్డారు. గతంలో ఉన్న మహిళా కమీషన్ వేరని, ఇప్పుడున్న మహిళా కమీషన్ వేరేలా ఉందని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఒక్క విద్యార్థినికి ఇబ్బంది కలిగినా తాను ఊరుకునేది లేదని, తాను అన్ని క్యాంపస్ హాస్టల్ తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు. సుమోటో కేసు నమోదు చేసి హాస్టల్ ను సీజ్ చేయాలని మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అధికారులను ఆదేశించారు.



# మియాపూర్‌లో మహిళ దారుణ హత్య

- నిద్రలో ఉండగానే అంతమొందించినట్టు అనుమానం
- ముఖంపై విచక్షణారహితంగా పొడిచిన దుండగుడు







**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతి నిధి, సెప్టెంబర్ 30:** మియాపూర్ లో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. దుండగులు నిద్రలోనే హతమార్చి ఉండవచ్చని భావిస్తున్నారు. ఆమెను అంతమొందించిన అనంతరం ముఖంపై స్క్రూ డ్రైవర్ తో విచక్షణారహితంగా పొడిచినట్టు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. సైబరాబాద్ కమీషనరేట్ లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల దీప్తి శ్రీనగర్ లోని సీబీఆర్ ఎస్టేట్స్ ఫ్లాట్ నెంబర్ 110లో బండి స్పందన (29) నివసిస్తుంది. ఆగస్టు 4, 2022న వారణాసి వినయ్ కుమార్ తో వివాహం కాగా భార్య భర్తల మధ్య గొడవలు ముదరడంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకుని వేర్వేరుగా నివసిస్తున్నారు. భర్త కూడా ఇదే కాలనీలో ఉంటున్నాడు. ఐ.డి.ఎఫ్.సి. బ్యాంకులో పనిచేస్తున్న మృతురాలు తన ఉద్యోగానికి ఇటీవలే రిజైన్ చేసినట్టు పోలీసులు తెలిపారు. టీచరుగా పనిచేస్తున్న మృతురాలి తల్లి నమ్రుత ఉదయం 8 గంటలకు ఇంటికి తాళం వేసి స్కూలుకి వెళ్ళిపోయింది. సాయంత్రం 4 గంటలకు తల్లి ఇంటికి చేరుకోగా కూతురు ఎంతకూ స్పందించకపోవడంతో తలుపు పగులగొట్టి లోపలికి వెళ్ళగా హత్యకు గురైనట్టు గుర్తించింది. మియాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో ఇన్స్పెక్టర్ వి.దుర్గ రామలింగ ప్రసాద్, ఎస్ఐ కోన వెంకట్, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఫ్లోర్ పై పరుపు మీద పడుకున్న మృతురాలి తలను గోడకేసి కొట్టి చంపి ఉండవచ్చని భావిస్తున్నారు. అనంతరం స్క్రూ డ్రైవర్ లాంటి పదునైన ఆయుధంతో ముఖంపై అనేక చోట్ల విచక్షణారహితంగా పొడిచినట్టు పోలీసులు గుర్తించారు. తెలిసినవారే ఇంట్లోకి చొరబడి అంతమొందించిన అనంతరం తాళం వేసి వెళ్ళిపోయి ఉండవచ్చని కూడా అనుమానిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ సేకరించిన పోలీసులు వాటి ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. మియాపూర్ ఇన్స్పెక్టర్ వి దుర్గా రామలింగ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుంది : ఈటల



**ఖైరతాబాద్ 30 సెప్టెంబర్ (నవ భూమి ప్రతినిధి):** సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా కంటక పాలన సాగిస్తుందని, ప్రజా పాలన పేరు చెబుతూ ప్రజలను అన్ని రకాల భయాందోళనలకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కాక తప్పదని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తప్పుడు హామీలతో రాష్ట్రంలోని రైతన్నలను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ని నిలదీస్తూ నగరంలోని ధర్నా చౌక్ లో బీజేపీ ప్రజా ప్రతినిధులు 24 గంటల రైతు హామీల సాధన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం ఉదయం నుండి మంగళవారం ఉదయం అనగా సెప్టెంబర్ 30 ఉదయం నుండి అక్టోబర్ 1 ఉదయం వరకు అనగా 24 గంటలు దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ దీక్ష కార్యక్రమానికి బిజెపి శ్రేణులు నిబద్ధతతో పాల్గొన్నారు. ప్రజలను రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం సరికాదని ఈ సందర్భంగా ఈటల రాజేందర్ హితవు పలికారు.

## అభాగ్యులకు అండగా కూకట్ పల్లి వినాయక భక్త బృందం



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 30, (నవభూమి ప్రతినిధి) :** గణేశుని మహిమ గల లడ్డును వేలం వేసి వచ్చినటు వంటి డబ్బును ప్రజాసేవ కోసం ఉపయోగిస్తున్నామని వినాయక భక్త బృందం చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు అన్నారు. గత 12 సంవత్సరాల నుండి అభాగ్యులైన ఒంటరి మహిళలకు, వితంతువులకు, వయోవృద్ధులకు మూడు నెలలకు 900 రూపాయలు, సంవత్సరానికి 3600 ప్రతి ఏటా సుమారు 150 మందికి నగదు రూపంలో పెన్షన్ లు ఇస్తూ వారికి అండగా ఉంటున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. మానవసేవే మాధవ సేవ అన్నట్టు ఉడతా భక్తితో సంవత్సరానికి రూ.3600 లు ప్రతి మహిళకు సుమారు 150 మంది వరకు ఇచ్చి వారికి అండగా ఉంటున్నామని తెలియజేశారు. ఈ పెన్షన్ ద్వారా లబ్ధి పొందినటువంటి మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు తెలియజేశారు. గత 12 సంవత్సరాలగా కమిటీ సభ్యుల యొక్క మద్దతుతో విజయవంతంగా నడుస్తుందన్నారు. ప్రజలకు కొంతవరకు మేలు జరుగుతుందని భావిస్తున్నామన్నారు. ఆ భగవంతుడు ఎల్లవేళలా మయందు దయతలచి ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అర్శనపల్లి సూర్యారావు, ఉపాధ్యక్షులు నాయినేని పద్మారావు, కోశాధికారి చౌదరి సూర్యరావు, కార్యదర్శి అనంత నాగరాజు, సభ్యులు నర్సింగ్ రావు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోతినగర్ గౌడ సంఘం నూతన కార్యవర్గం

### అధ్యక్షులుగా ఎస్.శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా పి.వెంకటేష్ గౌడ్.ఉపాధ్యక్షులుగా ఏ.గిరిధర్ గౌడ్

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 30, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ మోతినగర్ గౌడ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్.శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. తెలంగాణ మోతీనగర్ గౌడ సంఘం అధ్యక్షునిగా ఎస్.శ్రీనివాస్ గౌడ్, చైర్మన్ గా ఈ. సంజీవ గౌడ్, సలహదారులు గా బి.సత్యనారాయణ గౌడ్, ఎం.బాబు రావు, ఎల్.వెంకయ్య గౌడ్, ఈ.లాలయ్య గౌడ్, సి.హెచ్.హనుమంతుగౌడ్, ఉపాధ్యక్షులుగా బి.నరసింహా గౌడ్, ఏ.గిరిధర్ గౌడ్, ఎం.కృష్ణాగౌడ్, జి.బాలరాజు గౌడ్, ఎ.నరేందర్ గౌడ్, జి.మురళీ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వి.బాలరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా పి.వెంకటేష్ గౌడ్, కోశాధికారిగా ఎం.రాంబాబు గౌడ్, సంయుక్త కార్యదర్శిగా కె.నవీన్ గౌడ్, బి.సురేందర్ గౌడ్, ఎన్.శ్రీకాంత్ గౌడ్, కె.నాగరాజు గౌడ్, కె.నాగరాజు గౌడ్, కె.దశరథ్ గౌడ్, వి.మనీష్ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా పి.గోపాల్ గౌడ్, పి.వెంకటేష్ గౌడ్, పి.శేఖర్ గౌడ్, బి.నరేష్ గౌడ్, బి.వెంకటేష్ గౌడ్, ఎస్.శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా పి.రవిగౌడ్ తోట, జి.వేణు గౌడ్, జి.శివ గౌడ్, బి.పరమేష్ గౌడ్, వి.పవన్ గౌడ్, కె.సాయిగౌడ్, తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, అంబాల మహేష్ గౌడ్, గంధం యేసు రాజు లతో పాటు ప్రముఖులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.





## శ్రీ చైతన్య యాజమాన్యానికి సమన్లు

(1వపేజీ తరువాయి)నాకు తెలుసు అని చెప్పారు.

### లక్షలో ఒకరికి మాత్రమే ర్యాంకు:

### - మూడు లక్షలు ఫీజు వసూలు చేస్తున్నారు

శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో లక్షలో ఒకరికి ర్యాంకు వస్తే దాన్ని అడ్డం పెట్టుకొని భారీ ఎత్తున ప్రచారం చేసుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద నిలదీశారు. ఒక్కొక్కరికి మూడు లక్షలు వసూలు చేస్తున్నారని, మీకు ఫీజులు కట్టడానికి వాళ్ళు ఆస్తులు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల దగ్గర లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదించుకుని ఏమి చేసుకుంటారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలకు చెందిన అన్ని హాస్టళ్ళు ఇంతకంటే దారుణంగా ఉన్నాయని, మెయింటెనెన్స్ చాలా అధ్వాన్నంగా ఉందని మండిపడ్డారు. గతంలో ఉన్న మహిళా కమీషన్ వేరని, ఇప్పుడున్న మహిళా కమీషన్ వేరేలా ఉందని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఒక్క విద్యార్థినికి ఇబ్బంది కలిగినా తాను ఊరుకునేది లేదని, తాను అన్ని క్యాంపస్ హాస్టల్ తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు. సుమోటో కేసు నమోదు చేసి హాస్టల్ ను సీజ్ చేయాలని మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అధికారులను ఆదేశించారు.

## బతుకమ్మ కుంట వద్ద ఆడపడుచులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

### కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 30, (నవభూమి ప్రతినిధి) :** బతుకమ్మ కుంట వద్ద ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం బతుకమ్మ కుంట పార్కులో పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్ సహకారంతో పార్కులో పనులను పరిశీలించామన్నారు. సద్దుల బతుకమ్మ రోజు వరకు అక్కడ అన్ని సౌకర్యాలు కలిగించే లాగా జిహెచ్ఎంసి యంత్రాంగం తో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఫణీంద్ర, మహిళా నాయకురాలు రేష్మ, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి, బాబురావు, ఎల్ఐజి అసోసియేషన్ సభ్యులు సరస్వతి, సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

## కూకట పల్లిలో వాహ్ తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన బండి రమేష్

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 30, (నవభూమి ప్రతినిధి) :** కేపీహెచ్ బీ కాలనీ ఫోరం మాల్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన వాహ్ తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాట్లను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు రోబోటిక్ కన్స్యూమర్ స్టాల్స్, ఎమ్యూజ్మెంట్ పార్క్, రెస్టారెంట్ కళంకారి వస్త్రాలు, 100 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ నిర్వహణలో తమకు 39 సంవత్సరాల అనుభవం ఉందని నిర్వాహకులు రాజశేఖర్ రెడ్డి, భరత్ రెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరావు, ప్రవీణ్, ఫణి, పొడుగు అప్పారావు, శివ చౌదరి, బచ్చుమల్లి, రజిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం గ్రేవ్ యాడ్ సమస్య పరిష్కరించడంలో నిర్లక్ష్యం

## అధికారులు వైఖరికి నిరసనగా భైటాయించిన ఎంఏ మన్నన్






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30(నవభూమి ప్రతినిధి)** న్యూ శివాలయం లో ని ముస్లిం గ్రేవ్ యాడ్ మరమ్మత్ జ్యాపం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. 2020 లో నిధులు ముస్లిం గ్ధేవ్ యాడ్ పనులు ఇప్పటి వరకు చేయకపోవడం అధికారుల మ వైఖరికి నిరసనగా మన్నన్ గాజులరామరం మున్సిపల్ కార్యాలయం లోనీ ప్రజావాణి జరుగుతుండగా సమస్యను పరిష్కరించాలి బయటాయించి సమాధానం చేప్పే,దాకా,కదిలేదన్నారు. టౌన్ ప్లానింగ్, హెల్త్, శానిటేషన్ సమస్యల ను పరిష్కరించాలి వినతిపత్రాలు అందజేశారు.సూరారం డివిజన్ లోని నే హ్రునగర్ లో రోడ్ద సమస్యను పరిష్కరించడానికి మాజీ కార్పొరేటర్ పాలు కృష్ణ ఆద్వర్యంలో శంకర్ తదీతరులు కలిసి

వినతిపత్రం కమీషనర్ మల్లారెడ్డి కి ఇచ్చారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి లో రోడ్డు లు, వీధి దీపాలు, పేన్షనపై, టౌన్ ప్లానింగ్, హెల్త్, శానిటేన్ వివిధ, సమస్యల పై ఆయా కాలనీల నాయకులు కమిషనర్ ను కలిసి, వినతిపత్రం అందజేశారు. జంట సర్కిల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్, హెల్త్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ జలమండలిని సందర్శన మధుయాష్కి గౌడు

**ఎల్బీనగర్– నవభూమి ప్రతినిధి:**తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు లిమధు యాష్కి గౌడ్లి విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన సందర్భంగా అధ్యక్షులు సి. సతీష్ ప్రధాన కార్యదర్శి టీ.పి. రాఘవేంద్ర రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాజా, వైస్ ప్రెసిడెంట్ బి. మహేష్, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఎంప్లాయిస్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది ప్రధానమైన జనరల్ ట్రాన్స్ఫర్ లో ప్రత్యేక చొరవ చూపి సెక్షన్ టూ సెక్షన్ చేయించినందుకు శ్రీ మధు యాష్కి గౌడ్ కి అధ్యక్షులు సతీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉద్యోగుల సమస్యలపై పరిష్కార విధంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం





# 24 గంటలు రైతు హామీల సాధన దీక్ష

జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.

**ఎల్బీనగర్–నవ భూమి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు హామీలతో అన్నదాతలను మోసం చేసిన తీరును నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రజాప్రతినిధులు 24 గంటల రైతు హామీల సాధన దీక్ష ఇందిరా పార్క్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న శిబిరంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి లడ్డు పవిత్రం

**నవ భూమి ప్రతినిధి ఎల్బీనగర్**

కొత్తపేట సర్కిల్ వద్ద విశ్వహిందూ పరిషత్ వివేకానంద జిల్లా వారి ఆధ్వర్యంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులుసామ రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడు తూ ఎంతో పవిత్రతను చాటుకున్న తిరుపతి లడ్డు తయారీలో తేడా జరిగినది అని చెడు ప్రచారం తగ దు అని హెచ్చరిస్తున్నాం నిరసన ప్రదర్శన కార్యక్రమం కొత్తపేట్ సర్కిల్ వద్ద విశ్వహిందూ పరిషత్ వివేకానంద జిల్లా వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి తో పాటుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తోటి కార్పొరేటర్లు పాల్గొనడం జరిగింది...

# పండగకి ఊరెళ్తున్నారా..

- దొంగల బెడద ఉంది..జాగ్రతలు తీసుకోండి
- తగిన ఏర్పాట్లు చేసుకున్న తర్వాతే ప్రయాణాలు
- ఇంటిలోపల,బయట సీసీ కెమెరాలు పెట్టుకోండి
- ఊరుకెళ్లే విషయాన్ని సోషల్ మీడియాలో చేయొద్దు
- సైబరాబాద్ పోలీసులు హెచ్చరిక..

**హైదరాబాద్–నవభూమి:** దసరా పండగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లేవారికి సైబరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. పండగ వేళ ఊరెళ్తే తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంట్లో ఎవరూ లేకుండా వెళ్లిపోతే సొమ్మును జాగ్రత్త చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ రోజుల కంటే ఇలాంటి సందర్భాల్లో అధికంగా దొంగతనాలు జరుగుతాయని తెలిపారు. దొంగలు నిఘా పెట్టి నగదు, బంగారు నగలు ఎత్తుకెళ్తారని హెచ్చరించారు. ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లాల్సి వస్తే తగిన ఏర్పాట్లు చేసుకున్న తర్వాతే వెళ్లాలని చెప్పారు. లేదంటే తిరిగి వచ్చే లోపు దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని, విలువైన వస్తువులు ఉంటాయో లేదో గ్యారెంటీ ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు పలు కీలక సూచనలు చేశారు.‘

# ఈటలచేతుల మీదిగా సభ్యత్వ తీసుకున్న మాజీ సర్పంచ్ పొగిడి శంకర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(నవభూమి ప్రతినిధి)** గా,జులరామారం మాజీ సర్పంచ్ పగిడి శంకర్రెడ్డికి గాజులరామారం డివిజన్ మహారాజ గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ సభ్య త్వాన్ని తీసుకున్న సందర్భంగా నమోదు పత్రాన్ని అందజేసిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వారితోపాటు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, బిజెపి నాయకులు శేఖర్ యాదవ్ మరియు డివిజన్ బిజెపి నాయకులు.



## ర్హులైన జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి

# రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ కోరారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంతో పాటు ఇతర జిల్లాల గ్రామీణ విలేకరుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ స్పందించి విధాన పరమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రి రాష్ట్రంలోని యూనియన్ నేతలతో సంప్రదింపులు జరిపి ఒక రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుని ముందుకు సాగితే బాగుంటుందని, అ దిశగా చర్యలు మొదలుపెట్టాలని కోరారు. ఇళ్ల స్థలాల విషయంలో స్వప్రయోజనాల కోసం కొందరు గందరగోళాన్ని సృష్టించి జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్నారని, ప్రభుత్వమే దీని విషయంలో స్పష్టత ఇచ్చినట్లయితే బాగుంటుందని విషయాన్ని సూచించారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై పలుచోట్ల దాడులు జరుగుతున్నాయని వాటిని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని అటాక్స్ కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టులకు దుండిగల్ లోనే ఇళ్ల స్థలాలను కేటాయించే దిశగా ప్రభుత్వంపై తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఒత్తిడి తీసుకొస్తుందని ఈ సందర్భంగా ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నిధులతో సూరారంలోని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి జర్నలిస్టులకు అందుబాటులో తీసుకువస్తామని ఈ



సందర్భంగా ప్రకటించారు. కుత్బుల్లాపూర్ నియోజక టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు సుధీర్ మంకాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా నాయకులు కొలిపాక వెంకట్, సుగ్రీవుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులో శ్రీనివాస్, నర్సింలు, పత్తి మాధవ్, శ్రీగిరి శ్రీనివాస్, ఎర్రోళ్ల బాబు, సురేష్ గౌడ్, శోభన్, కళ్యాణ్, బాన్సాడ వెంకటేష్, జుట్టు సాయి, అనంత రావు, క్రిష్ణ పంతులు, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, గణేష్ రెడ్డి, ఉదయ్, రాజేశ్వర్, తదితర జర్నలిస్టు పాల్గొన్నారు.